

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 17 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 18, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పోరు ముగిసింది..

# సేవ మిగిలింది






బీసీలు కన్నీళ్లు పెట్టుకున్నారు

దివ్యాంగులు విలపించారు

రాష్ట్ర వ్యాప్తంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

ఎమ్మెల్యే స్థాయి ఎన్నికలను తలపించిన పంచాయతీల పోరు

ప్రజల మనోభావాలను పూర్తిగా శాసించారు

రాజకీయ పదవుల దాహం ప్రాణాలు తీసుకునే వరకు వచ్చింది

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఆస్తుల అమ్ముకున్నారు

సహజ పోరు కన్నా కక్ష సాధింపుల పోరే ఎక్కువగా సాగింది

నాయకులు గెలిచారు ప్రజలు ఓడిపోయారు

డబ్బులు తీసుకోకుండా ఓట్లు వేయని గ్రామం లేదు

గ్రామాల అభివృద్ధి గాడిన పడేనా గాలికి వదిలేయబడేనా !

పలుచోట్ల విపరీతమైన పరస్పర దాడులు సాగాయి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల పోరు ముగిసిందని డాక్టర్ బరిగెల శివ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 12,728 సర్పంచ్ స్థానాలకు గాను 1,12,242 వార్డు స్థానాలకు గాను మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబడ్డాయని తెలిపారు.డిసెంబర్ 11, డిసెంబర్ 14, డిసెంబర్ 17, తేదీలలో నిర్వహించబడిన సర్పంచ్ ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించ బడినట్లు పేర్కొన్నారు.వర్గ పోరుకు సమీపంగా తీవ్రమైన గొడవలకు దారి తీసిన సందర్భాలు లెక్కలేనన్ని కలవన్నారు. చాలాచోట్ల పార్టీల మధ్య దాడులు జరిగాయని ఒకరిపై మరొకరు కర్రలతో, కత్తులతో కొట్లాటలు పెట్టుకొని దాడులు చేసుకున్నారన్నారు. పెద్ద గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే ఎన్నికల స్థాయికి  తగ్గట్టుగా పలు పార్టీల మధ్య పోటీ జరిగిందన్నారు.డబ్బులు పంచడం మొదలుకొని మందు బాటిల్లు పంచడం కొన్ని రకాల వస్తువులను ప్రజలకు చేరవేస్తూ ఓట్ల ఆకర్షణ కల్పించుకున్నారన్నారు.మూడు విడతల్లో భాగంగా పోలీస్ అధికారుల సేవలు రాష్ట్రస్థాయిలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా కొనసాగాయని ప్రశంసించారు.వృద్ధులకు వికలాంగులకు

- మిగతా 2లో..



## మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం

ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు.

- న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్

2

## జర్మనీలో.. రాహుల్ పర్యటన

మ్యూనిచ్‌లో బిఎండబ్ల్యూ ప్లాంట్ సందర్శన

తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన

వివరాలు 4లో

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సిఎం

2







## వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల

లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి

కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు సూచన


3

## క్రిస్మస్ క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ బరిగెల శివ

మతాలకు అతీతంగా సమానత్వాన్ని చాటాలి

డాక్టర్ బరిగెల శివ నివాసంలో క్యాలెండర్, డోర్ స్టిక్కర్స్ ఆవిష్కరణ

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక జోన్ హోదా

**8 డివిజన్ల ఏర్పాటు కోరుతూ కాంగ్రెస్ నాయకుల వినతిపత్రం**




**బడంగ్‌పేట్ (జై భీమ్ న్యూస్)**

వేగంగా అభివృద్ధి చెందుతున్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించి, జనాభా ఆధారంగా కొత్తగా 8 డివిజన్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒక్కో డివిజన్‌కు సగటున 15,000 నుంచి 20,000 ఓటర్లు ఉన్నారని, అయితే పట్టణ విస్తరణ, నివాస సముదాయాల పెరుగుదలతో కార్పొరేషన్ పరిధి వేగంగా విస్తరిస్తోందని నాయకులు తెలిపారు. రాబోయే ఎన్నికల నాటికి ఒక్కో డివిజన్‌లో 40,000 నుంచి 50,000 ఓటర్లు ఉండే అవకాశం ఉన్నందున, ఇప్పుడే డివిజన్ల పునర్విభజన చేపట్టాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పరిపాలన, మౌలిక వసతుల సమర్థవంతమైన అమలు, అధికార యంత్రాంగంపై భారం తగ్గించాలంటే వెంటనే 8 డివిజన్ల ఏర్పాటు అత్యవసరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అలాగే, కొత్తగా ఏర్పాటు చేసే డివిజన్లకు పాత గ్రామాల చారిత్రక పేర్లను కొనసాగించాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్ – కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వైస్ మాజీ అధ్యక్షులు, పుట్టగాళ్ల జగన్ – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పుట్టగాళ్ల భాస్కర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా కోరారు.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

**సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది**

**ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**



ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శు క్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# ఆధార్ డేటా సురక్షితం

**పార్లమెంటులో కేంద్రమంత్రి వెల్లడి**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ డేటా బేస్ నుంచి ఆధార్‌కార్డు హోల్డర్ల డేటా దుర్వినియోగం జరగలేదని కేంద్రం స్పష్టంచేసింది. ఆధార్ డేటా బదిలీ, స్టోరేజీ సమయంలో అధునాతన ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ క్రిటికల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొటెక్షన్ సెంటర్ పర్యవేక్షణలో ఆధార్ వ్యవస్థ సురక్షితంగా ఉందని తెలిపారు. అధునాతన భద్రతా చర్యల కారణంగా పౌరుల ఆధార్ డేటా సురక్షితంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఉడాయ్‌లో సుమారు 134 కోట్ల మంది ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 16వేల కోట్ల అథంటికేషన్ లావాదేవీలు జరిగాయని కేంద్రమంత్రి తన సమాధానంలో వెల్లడించారు. బలమైన సాంకేతిక, సంస్థాగత భద్రతా చర్యల కారణంగా ఆధార్ డేటా సురక్షితంగా ఉందని తెలిపారు. ఆధార్ డేటా భద్రతకు ఉడాయ్.. డిఫెన్స్- ఇన్- డెప్త్ విధానాన్ని అనుసరిస్తూ బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. ఇందులో ఒక లేయర్ దెబ్బతిన్నా.. మిగిలినవి డేటాకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఇది ఎప్పటికప్పుడు ఆధార్ సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సూచనలు చేస్తుంటుందని పేర్కొన్నారు. దీనికితోడు స్వతంత్ర ఆడిట్ ఏజెన్సీలు కూడా ఆధార్ ఎకోసిస్టమ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.

# పోరు ముగిసింది సేవ మిగిలింది

మొదటి పేజీ తరువాయి

ఓటు హక్కు ఉపయోగించుకునే విధానంలో పోలీస్ సేవలు సహాయార్థంగా నిలిచిన తీరు అమోఘమని తెలిపారు. గెలిచిన పార్టీలు ఓడిన పార్టీలను అవమాన పరుస్తూ అవహేళన పరుస్తూ నీచాతితి నీచమైన సంస్కృతికి తెరలేపారన్నారు. పంచాయతీ ఎన్నికలు ముగిశాక చాలా గ్రామాలలో నాయకుల బలబలాల మధ్య జరిగిన ఎన్నికలకు గాను ఒక్కసారిగా గొడవలు బగ్గుమన్నాయని రాష్ట్ర రాజకీయాల వర్గ పోరు గ్రామస్థాయిలో పెట్రేగి పోయిందన్నారు. చాలాచోట్ల ఎన్నికల అధికారులు కేసులు నిర్వహించారని అయినప్పటికీ గ్రామస్థాయి పగలు, ప్రతికారాలు అంటేనే వివరించడానికి వీలులేని విధంగా ఉంటాయని మరొక్కసారి 2025 గ్రామపంచాయతీ ఎన్నికలతో రుజువైందన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ప్రత్యక్షంగా హెచ్చరించారు. దివ్యాంగులు వాళ్ల ఉనికిని చాటుకునే అవకాశాన్ని కోల్పోయినట్లుగా సర్పంచ్ ఎన్నికల్లో దివ్యాంగులను పోటీలో నిలవకుండా అడుగడుగునా అడ్డుపడినారన్నారు. రిజర్వేషన్ల హక్కుల్లో భాగంగా బీసీలకు గాని వివ్యాంగులకు గాని న్యాయం జరిగినట్లయితే గ్రామపంచాయతీలు కలకలలాడే వన్నారు. ఐదు సంవత్సరాలుగా గ్రామస్థాయి రాజకీయాలను శాసించిన నాయకులు పార్టీలకు సంబంధం లేకుండా లోతైన ఓటమిలను చవిచూశారని రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజల్ని వేధిస్తే ఏం జరుగుతుందో గ్రామ స్థాయి రాజకీయాలు చూడ చక్కగా గుర్తు చేశాయన్నారు. కొన్నిచోట్ల ఎంత డబ్బు పంచిన అభ్యర్థులు గెలవలేకపోయారని వాటి వల్ల ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ప్రజల మనోభావాలను గెలుచుకున్న నాయకులు సర్పంచ్ ఎన్నికల పోరులో సునాయాసంగా గెలుపొందారున్నారు. అహంకారం అధికారం పైసభలుపు కలిగిన నాయకులను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైస తీసుకోకుండా ఓటు వేయని గ్రామం లేదని ఈ సర్పంచ్ ఎన్నికల ద్వారా మరొక్కసారి రుజువైందన్నారు. ఆశించిన స్థాయిలో ప్రజలు నిజాయితీని కనపరుస్తారని భావించినప్పటికిని ఓట్ల కోసం డబ్బులు తీసుకునే సంస్కృతిని మాత్రం వీడ లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. డబ్బులు పెట్టి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు గ్రామాలపై పడి పైస సంపాదనతో రెచ్చిపోయే ఆస్కారం తప్పకుండా ఉంటుందన్నారు. విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసిన నాయకులు గ్రామాలపై పడి పంచాయతీలు భూ సెటిల్మెంట్లు తగాదాలు వ్యాపారాలు విచిత్రమైన కొత్త కొత్త పనులను షురు చేస్తూ డబ్బులు సంపాదన కోసం తహతహా లాడుతాన్నారు. ప్రజలను మభ్యపెట్టి గెలిచిన నాయకులు ఎలాగో ప్రజలకు సేవ చేయలేరని ప్రజల మనసును గెలిచి గెలుపొందిన నాయకులు మాత్రం తప్పకుండా ప్రజల పక్షాన నిలబడగలరని ఆశించాల్సి ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం లెక్కలు ఎంత మంది అభ్యర్థులు స్థిరాస్తులకు సంబంధించిన భూములను ఆస్తులను తాకట్టు పెట్టుకున్నారని, అమ్ముకున్నారని తెలిపారు. గ్రామస్థాయికి మించిన డబ్బులను ఖర్చు చేసి సర్పంచ్ ఎన్నికల పోరును తీవ్రమైన ఖర్చుతో కూడుకున్నదని తెలిపే విధంగా ప్రయత్నాలు చేసిన అభ్యర్థులు రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలను తీవ్ర ఖర్చుతో ముగించారన్నారు. ఎన్నికల మొగియాకముందే ఎన్నో నేరాలు-ఘోరాలు తలపించే విధంగా పరస్పర దాడులు చేయబడ్డాయని రాను రాను మరెన్నో గొడవలను, దాడులను చూడాల్సి వస్తుందోనని ఆందోళన వ్యక్తపరిచారు. సర్పంచ్ పదవిలకు గాను ప్రభుత్వం చెల్లించే జీతం ఏ మాత్రం సరిపోదని కొంతమంది సర్పంచులు గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కృతనిచ్చయంతో ఉంటుండగా మరికొంతమంది సర్పంచులు గ్రామస్థాయిలో వ్యాపారాలను చేసుకుని ఎన్నికల్లో ఖర్చు చేసిన సొమ్ముతో పాటు అందినంత దోచుకోవాలని తీవ్రమైన ఉత్సాహంతో ఉంటున్నట్లుగా ప్రస్తుతం ముగిసిన ఎన్నికల పద్ధతులు ఎన్నికల్లో గెలిచిన నాయకుల పద్ధతులు తెలియజేస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసేవ అనే శాసనానికి ఎంతమంది కట్టుబడి ఉంటారో కొత్తగా గెలిచిన సర్పంచుల భవితత్వం తొందరలోనే బయటపడబోతుందన్నారు. ప్రజలకు సేవ చేసి ప్రజా సేవకులుగా పేరుపొందుతారా ప్రజలను వంచించి ప్రభుత్వాలకు వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ కావలసినంత సొమ్మును సంపాదించుకొని వ్యక్తిగత స్వార్థాన్ని బలపరచుకుంటారా కొత్తగా గెలిచిన సర్పంచులకే వదిలేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కేటాయించబడుతున్న నిధులు, ప్రభుత్వం నుండి మంజూరు చేయబడుతున్న నిధులు, గ్రామస్థాయిలో పన్నుల రూపంలో పోగు చేయబడుతున్న సొమ్మును ఏమాత్రం అవినీతికి పాల్పడకుండా, దారి మళ్లించకుండా వాటిని గ్రామ సేవ కోసం గ్రామాల అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలని అలాంటప్పుడే సర్పంచులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. డబ్బులు పంచాం సర్పంచులుగా గెలిచాము అనే దురాలోచనను తొలగించుకోవాలని సాధ్యమైనంత మేర ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల జీవితాన్ని మెరుగుపడే విధంగా గ్రామాలను, ప్రజలను అభివృద్ధి చేయాలన్నారు. చిన్న గ్రామాలు మొదలుకొని పెద్ద గ్రామాల వరకు గ్రామస్థాయి విద్య, వైద్యంతో పాటు పేదవాళ్లకు పనికి ఆహార పథకాలకు సంబంధించిన పనులను, ప్రభుత్వాల నుండి వస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందించబడే విధంగా సర్పంచుల సేవలు నిరంతరం కొనసాగాలన్నారు. గ్రామాలను అభివృద్ధి పరుస్తారా గాలికి వదిలేస్తారా తొందరలోనే తేలిపోతుందన్నారు. రాష్ట్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన గ్రామాలు లక్షలలో వేలంపాటలు పాడుకున్నారని వాటి సొమ్మును సర్పంచుల ఖాతాలో వేస్తారా, గ్రహమాల ఖాతాల్లో వేస్తారా ఆయా ఏకగ్రీవ గ్రామాల సొమ్మంతా ఏం చేస్తారో వేచి చూడాలన్నారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

**ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం**

**హైదరాబాద్,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

**గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం**

**తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు**

**సిద్దిపేట,డిసెంబర్17(జై భీమ్ న్యూస్):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# క్రిస్మస్ క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ బరిగెల శివ

**మతాలకు అతీతంగా సమానత్వాన్ని చాటాలి**

**డాక్టర్ బరిగెల శివ నివాసంలో క్యాలెండర్, డోర్ స్టిక్కర్స్ ఆవిష్కరణ**




**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

క్రిస్మస్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జై భీమ్ టీవీ వ్యవస్థాపకులు,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ నివాసంలో ప్రత్యేకంగా ముద్రించిన శు భాకాంక్షల క్యాలెండర్‌తో పాటు డోర్ స్టిక్కర్స్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా, ఐనవోలు మండలం, నందనం గ్రామ బిలీవర్స్ చర్చి ఫాదర్ షద్రక్ విజయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్ షద్రక్ విజయ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, క్షమ, మానవ సేవకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఇంట్లో ఐక్యత, సోదరభావం పెంపొందించాలనే సందేశాన్ని క్యాలెండర్‌లు, డోర్ స్టిక్కర్స్ ప్రజల్లోకి తీసుకెళ్తాయని పేర్కొన్నారు. డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ, మతాలకతీతంగా మానవత్వం, సమానత్వం, న్యాయం అనే విలువలతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడమే జై భీమ్ ఆశయమని తెలిపారు. నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ12 వార్డ్ మెంబెర్ ఇస్రం నరేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# రియల్టర్ మోసం చేశాడని ఆందోళన

**ఏలూరు,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. గుంపర్రులోని కడిమిపుంతలో తుంగ నాగేశ్వర రావు అనే వ్యక్తిని దొంగగా ఆరోపిస్తూ.. ఆయన ఇంటిపై స్థానికులు కొందరు కోడిగుడ్లతో దాడి చేశారు. అంతేకాకుండా.. మైక్ సెట్‌తో పాటలు పాడుతూ నాగేశ్వర రావు ఇంటి ఎదుట అక్కడి యువకులు, మహిళలు బైఠాయించి ఆందోళన చేపట్టారు . ఈ నేపథ్యంలో నాగేశ్వర రావు కోడలైన ఆ గ్రామ సర్పంచ్ అమూల్యతో వాగ్వాదానికి దిగారు. రియల్ ఎస్టేట్ పేరుతో తమను నాగేశ్వర రావు మోసం చేశాడని ఆందోళన చేస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు.

# కేయూలో యాంటీ సెక్సువల్ హరాస్మెంట్ అవగాహన కార్యక్రమాలు

**హన్మకొండ, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ యాంటీ సెక్సువల్ హరాస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్)లో యాంటీ సెక్సువల్ హరాస్మెంట్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా రంగోలి పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది విద్యార్థినులు పాల్గొని, మహిళా సాధికారత, సామాజిక అవగాహన, లైంగిక వేధింపుల నివారణ వంటి అంశాలపై రంగురంగుల రంగవల్లులను రూపొందించారు. అలాగే, డిసెంబర్ 18వ తేదీన విశ్వవిద్యాలయ కాంపస్‌తో పాటు మహిళా ఇంజనీరింగ్ కాలేజీ కాంపస్‌లోని వివిధ విభాగాల విద్యార్థినులు, విద్యార్థుల కోసం ఇంగ్లీష్ విభాగంలో ఐదు నిమిషాల వ్యవధి గల షార్ట్ ఫిలిం పోటీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలో విద్యార్థినులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ పోటీలలో విజయం సాధించిన వారికి డిసెంబర్ 20వ తేదీన సెనెట్ హాల్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు యాంటీ సెక్సువల్ హరాస్మెంట్ సెల్ సంచాలకులు డా. ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు.




## రవీందర్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన తెలంగాణ జాగృతి నేతలు

**హైద్రాబాద్, డిసెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**




తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధులు నలమాస శ్రీకాంత్ గౌడ్, మనోజా గౌడ్ ఎమ్మెల్సీ రవీందర్ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత గురించి రవీందర్ రావు చేసిన వ్యాఖ్యలు అనుచితమైనవని, మహిళా నాయకురాలిపై ఈ తరహా వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, రవీందర్ రావు తన రాజకీయ జీవితంలో బీఆర్ఎస్‌కు ద్రోహం చేసిన చరిత్ర ఉందని ఆరోపించారు. 2018లో టికెట్ రాకపోవడంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శలు చేశారని, ఇతర రాజకీయ పార్టీలతో చర్చలు జరిపిన అంశాలు కూడా ప్రజలకు తెలిసినవేనని తెలిపారు. ఉప ఎన్నికల సమయంలో పార్టీకి నష్టం కలిగేలా వ్యవహరించారని, నల్గొండ, మునుగుడు, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ వంటి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పరాభవానికి రవీందర్ రావు రాజకీయ వైఖరి కూడా కారణమని ఆరోపించారు. గిరిజన నాయకులపై కుట్రలు చేశారని, కాంగ్రెస్ అభ్యర్థులకు పరోక్షంగా సహకరించారని పేర్కొన్నారు. విద్యాసంస్థల నిర్వహణలో గిరిజన, బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగిందని, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన అంశాలపై కూడా తీవ్ర ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. భూ వివాదాలు, అక్రమ ఆస్తులపై ఇప్పటికే ఫిర్యాదులు, కోర్టు కేసులు కొనసాగుతున్నాయని అన్నారు. మనోజా గౌడ్ మాట్లాడుతూ, మహిళలపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ప్రజాప్రతినిధులు భాషా పరిమితి పాటించాలని హితవు పలికారు. కవిత రాజకీయ, సామాజిక సేవలను తక్కువ చేసే ఉద్దేశంతోనే రవీందర్ రావు ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 2న 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా మానుకోటకు వస్తామని, అక్కడ ప్రజల ముందు రవీందర్ రావుపై ఉన్న ఆరోపణలకు సంబంధించిన అంశాలను వివరించనున్నట్లు జాగృతి నేతలు తెలిపారు. బీఆర్ఎస్‌కు, తెలంగాణ ఉద్యమానికి ద్రోహం చేసిన వ్యక్తులు కవిత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వారు స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్‌గా మార్చకూడదు

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్

**హన్మకొండ, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



ఉపాధి హామీ చట్టాన్ని స్కీమ్‌గా మార్చాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేని దళితులు, గిరిజనులు, పేదలు, రైతు కూలీలు, వ్యవసాయ కూలీలు రోజువారీ ఉపాధి దొరకక ఆకలితో అలమటించిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, అప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో తీవ్ర పోరాటాల ఫలితంగా ప్రతి పేదవాడికి సంవత్సరానికి వంద రోజుల ఉపాధి కల్పించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంటు ద్వారా తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఈ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం రైతు కూలీలు, కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లోనే కాక పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి కల్పించేందుకు పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తున్న సమయంలో, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి ఒక స్కీమ్‌గా తీసుకురావడం వల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ మార్పుల వల్ల ముఖ్యంగా ఎస్సీలు, ఎస్టీలు, గిరిజనులు, బీసీలు వంటి వెనుకబడిన వర్గాలు ఎక్కువగా ఉపాధి కోల్పోయి అర్థాకలితో జీవించే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే వంద రోజుల ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 60 శాతం మాత్రమే భరిస్తూ, మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలపై మోపడం వల్ల కూడా పథకం సక్రమంగా అమలుకావడం లేదన్నారు. అలాంటి పరిస్థితిలో ఈ చట్టాన్ని స్కీమ్‌గా మార్చాలనే ఆలోచనలను పూర్తిగా విరమించుకొని, 200 రోజుల ఉపాధి హామీ చట్టంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో రైతు కూలీలు, వ్యవసాయ కూలీలు, కార్మికులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉధృత ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని మంద సంపత్ హెచ్చరించారు.

## వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల

లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ తదితర రంగాల్లో ప్రగతి సాధించాలి

కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు సూచన



**అమరావతి,డిసెంబర్17(ఆర్ఎన్ఎ):**

వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశు గ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు.దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.


### అమరావతిలోనే గణతంత్ర వేడుకలు

**అమరావతి:** గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలను రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఉమ్మడి ఆంధప్రదేశ్ విభజన అనంతరం ప్రతి ఏటా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి మాత్రం రాజధాని అమరావతిలోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు రాయపూడి సీఆర్డీఏ ఆఫీసు సమీపంలో 20 ఎకరాల్లో రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సీఆర్డీఏకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

## సెల్యూట్.. జయరాజ్ పోలీస్..!

మానవత్వంతో ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసిన పోలీస్

**వరంగల్, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



ప్రజాస్వామ్య పండుగైన ఎన్నికల వేళ, ప్రతి ఓటు విలువైనదేనని మరోసారి నిరూపించిన సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోజేరువు గ్రామంలో చోటుచేసుకుంది. పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ తన సేవాభావంతో ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామానికి చెందిన ఓ పండు ముసలావిడ వయోభారం, శారీరక బలహీనత కారణంగా పోలింగ్ కేంద్రానికి చేరుకోలేక ఇబ్బంది పడుతుండటాన్ని గమనించిన జయరాజ్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా మానవత్వాన్ని చాటుకున్నారు. ఆమె ఓటు హక్కు వినియోగించుకోవడమే లక్ష్యంగా, తన భుజాలపై ఎత్తుకుని పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లారు. ఈ దృశ్యం అక్కడున్న ఓటర్లు, ఎన్నికల సిబ్బంది, గ్రామస్తుల మనసులను హత్తుకుంది. ఒక పోలీస్ అధికారి కేవలం భద్రతకే పరిమితం కాకుండా, ప్రజల హక్కుల పరిరక్షణలో భాగస్వామిగా నిలవడాన్ని చూసి "సెల్యూట్ పోలీస్", "ఇదే నిజమైన పోలీస్ సేవ" అంటూ జయరాజ్‌ను ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు హక్కు పవిత్రమని, వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు సహకరించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదేనని ఈ ఘటన స్పష్టంగా తెలియజేసింది. ఎన్నికల సమయంలో సాధారణంగా ఒత్తిడి, ఉద్రిక్తత వాతావరణం కనిపించినా, జయరాజ్ చూపిన ఈ మానవీయ చర్య ప్రజలకు విశ్వాసాన్ని కలిగించింది. ఈ సంఘటన సోషల్ మీడియాలోనూ చర్చనీయాంశంగా మారగా, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచిన ఘటనగా పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల రక్షణే కాదు, ప్రజల హక్కుల పరిరక్షణ కూడా పోలీస్ బాధ్యతేనని నిరూపించిన హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ చర్య అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు


సీపీ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, 17 డిసెంబర్ 2025 ( జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి నేటి వరకు జరిగిన ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అభ్యర్థులు, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రభుత్వ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు డీసీపీ నుంచి హోంగార్డ్ స్థాయి వరకు 2 వేలకుపైగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి కమిషనరేట్ పరిధిలో కఠినంగా ఎన్నికల నిబంధనలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలు, గ్రామాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారని తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటివరకు రూ.6.74 లక్షల నగదు, 128 కేసుల్లో రూ.12.42 లక్షల విలువైన మద్యం, 49 కేసుల్లో 343 లీటర్ల గుడుంబా (రూ.1.27 లక్షలు), అలాగే రూ.1.23 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా 156 లైసెన్స్ తుపాకులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గతంలో గొడవలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుని 432 కేసుల్లో 2,638 మందిని బైండోవర్ చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

## కేయూలో ఈ నెల 18న లాన్ టెన్నిస్ ఎంపికలు



**హన్మకొండ, డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో లాన్ టెన్నిస్ స్త్రీ, పురుషుల విభాగాల ఎంపికలు ఈ నెల 18వ తేదీ (గురువారం) న కేయూ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు అన్ని అవసరమైన డాక్యుమెంట్లతో ఉదయం 8.00 గంటలకు కేయూ గ్రౌండ్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. లాన్ టెన్నిస్‌లో ఆసక్తి గల అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# పేదల పెన్నిధి శివశంకర్ రెడ్డి

**ప్రత్యక్ష ప్రజాసేవకు శంకర్ రెడ్డి జీవితం అంకితం**
**పేరు మోసిన సమస్యల పట్ల ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్నాడు**
**విమర్శలు ప్రతి విమర్శలకు ప్రజాసేవే సమాధానం**
**పేద బడుగు బలహీన వర్గాలకు సేవా రారాజుగా శంకర్ రెడ్డి**
**సమస్యల పట్ల అత్యంత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయగల సమర్థవంతమైన సర్పంచ్ శంకర్ రెడ్డి**
**కుల మత వర్గ బేధం రాజకీయాలకు అధికంగా సేవలందిస్తున్న శంకర్ రెడ్డి**
**అధికారంలో కన్నా ప్రజాసేవలోనే ఎక్కువ పేరు గడిస్తున్నారు**
**ప్రజాసేవలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతూ ప్రజల మధ్య జీవిస్తున్నాడు**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

అతనో పేరుమోసిన రాజకీయ వ్యక్తి పేరు పోలేపల్లి శివ శంకర్ రెడ్డి నిజాయితీ నిబద్ధత కలిగిన సేవకు నిరాడంబరమైన నిస్వార్థ భూ సేవలనుంచి బడుగు బలహీన పేద వర్గాలకు సుమారు 20 సంవత్సరాలు విభిన్నమైన సేవలు అందించారు.నర్సింహులగూడెం గ్రామంలో సంపాదించిన ప్రస్థానం ప్రజలు మరువలేనిది అనువయ పరిణామాలు చోటుచేసుకుని అవమానాలు అవహేళనను భరించి సామాన్య ప్రజలకు తన వ్యక్తిగత జీవన సద్భావం పై విశ్వాసం కలిగే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల పోరులో ఒక్కడే నిలిచి



చుక్కలు చూపించాడు కాంగ్రెస్ ప్రభంజనం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభంజనం సృష్టిస్తున్న సమయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సమితి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యల పథకాల సేవలను ఉన్నత స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్ శంకర్ రెడ్డి విజయోత్సవుడైనాడు తన జ్ఞానం తన పరిజ్ఞానం కాంగ్రెస్ పార్టీ బలం ఆరు సంక్షేమ పథకాల సేవలు శంకర్ రెడ్డి మచ్చలేని జీవితంపై నర్సింహులగూడెం ప్రజలకు అపారమైన నమ్మకం కలిగింది.

**ఆస్తుల సంపాదనపై ఆశలేదు..**

ప్రజాసేవే ఊపిరిగా జీవన శైలిని కొనసాగిస్తున్న సర్పంచ్ పోలేపల్లి శంకర్ రెడ్డికి విలువైన పేరు ప్రఖ్యాతలు కలవు అంకితభావంతో గ్రామస్థాయి నుండి మండల స్థాయి పదవులను దాదాపుగా 10 సంవత్సరాల పాటు గొప్ప నాయకునిగా ఏదిగారు.ప్రజల్లో తనకు తిరుగులేని సుస్థిరమైన మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు ఆ ప్రస్థానంలోనే సంపాదనలపై మక్కువ లేకుండా ప్రజాక్షేత్రంలో సామాన్య జీవనం కొనసాగించారు.

**కష్టబోతుకు కష్టాల విలువ తెలుసు..**

నర్సింహుల గూడెం ప్రజల యొక్క లోతైన కష్టాలపై అనుభవం కలిగిన నాయకునిగా సర్పంచ్ శంకర్ రెడ్డి కు ప్రతి సమస్యపై అవగాహనతో పరిష్కరించే జ్ఞాన శక్తి సామర్థ్యాలు పుష్కలంగా ఉన్నాయి.కలాలకు అనుగుణంగా తన జీవితంలో ఎదుర్కొన్న కరుడుగట్టిన కష్టబోతు సమస్యల పట్ల ఒంటరి వాడే పోరాటం చేసి సమస్యను అధిగమించిన అనుభవం నేడు తను రాజకీయ జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి కష్టతరమైన సమస్యనైనా అలవోకగా సునాయసనంగా పరిష్కార మార్గం చేసి చూపుతున్నారు. సామాన్యుల ప్రజల కష్టం తెలిసిన వారిగా ఉన్నతమైన సర్పంచ్ గా పేరు ప్రఖ్యాతలు కలిగి ఉన్నప్పటికీ ప్రజాసేవలో కష్టబోతూ పాత్రను పోషిస్తున్నందుకు నర్సింహుల గూడెం ప్రజలు గర్వపడుతున్నారు.సామాన్య ప్రజలకు తన చిరునవ్వు పలకరింపు సామాన్యుల పరిష్కార మార్గాన్ని సులభతరం చేస్తుంది.

**శంకర్ రెడ్డి జీవితం ప్రజాసేవకే అంకితం అతి త్వరలో..**

## జర్మనీలో రాహుల్ పర్యటన

**మ్యూనిచ్‌లో బిండబ్ల్యూ ప్లాంట్ సందర్శప**
**తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన**

**బెర్లిన,డిసెంబర్17(ఆర్ఎన్ఎ):**

జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు.రాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపిసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

## కాకతీయ విశ్వవిద్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహణ



**హన్మకొండ, డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని పరీక్షల విభాగంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ మాట్లాడుతూ, ఏసుక్రీస్తు పుట్టినరోజును ప్రపంచమంతటా జరుపుకుంటున్న నేపథ్యంలో, కాకతీయ విశ్వవిద్యాలయంలో కూడా ఈ వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని, ఆయన బోధించిన మంచిని ఆచరణలో పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కంట్రోలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్, డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్, ఏఆర్ నేతాజీ, వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ప్రతాప్, బొక్క మొగిలి, కిరణ్ కుమార్, బిక్షపతి, తిరుపతి, నందయ్య, దామోదర్, అంకుష్, తిరుమల సింగ్, దేవమ్మ, కవిత, సునీతతో పాటు పరీక్షల విభాగానికి చెందిన టీచింగ్, నాన్-టీచింగ్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## తుది విడత పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, డిసెంబర్ 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**





వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జనగామ జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీస్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియతో పాటు ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ తనిఖీల్లో కమిషనర్ వెంట వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీ రవి, ఏసీపీ నర్సయ్య, అలాగే స్థానిక ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## వరంగల్‌లో భారీ ఇనుప ఖనిజ నిల్వల గుర్తింపుపై కేంద్ర నిర్లక్ష్యం

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**న్యూఢిల్లీ పార్లమెంట్, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ జిల్లాలో ఉన్న భారీ ఇనుప ఖనిజ నిల్వల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య విమర్శించారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఆమె, ఖనిజాభివృద్ధి, పర్యావరణ అనుమతులు, స్థానిక సంస్థలకు ఆదాయ భాగస్వామ్యం, గనుల భద్రతా తనిఖీలపై కేంద్ర ప్రభుత్వ స్పష్టత కోరారు. వరంగల్ జిల్లాలో సుమారు 40 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజ నిల్వలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో అంగీకరించినప్పటికీ, ఇప్పటివరకు వాటి అభివృద్ధి ఎందుకు ముందుకు సాగడం లేదని ఎంపీ లేవనెత్తారు. ఈ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానమిస్తూ, భారతీయ గనుల బ్యూరో నిర్వహించే జాతీయ ఖనిజ జాబితా (నేషనల్ మినరల్ ఇన్వెంటరీ) ప్రకారం 2025 ఏప్రిల్ 1 నాటికి వరంగల్ జిల్లాలోని ఇనుప ఖనిజ నిల్వలు 'రిమైనింగ్ రిసోర్సెస్' కేటగిరీలో ఉన్నాయని తెలిపారు. అయితే, ఇప్పటివరకు వరంగల్ జిల్లాలో ఒక్క ప్రధాన ఖనిజ గని లీజు కూడా మంజూరు కాలేదని, ఒక్క ఖనిజ బ్లాక్ కూడా వేలం వేయలేదని ఈ సమాధానంతో స్పష్టమవుతోందని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. అపారమైన ఖనిజ సంపద ఉన్నప్పటికీ, ఉపాధి అవకాశాలు, స్థానిక అభివృద్ధి, గ్రామ పంచాయతీలకు ఆదాయం వంటి ప్రయోజనాలు ప్రజలకు దక్కని పరిస్థితి కొనసాగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గనుల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ, తెలంగాణ ప్రాంతాల పట్ల వివక్ష చూపుతోందని ఎంపీ విమర్శించారు. వరంగల్ వంటి వెనుకబడిన జిల్లాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ఖనిజ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య డిమాండ్ చేశారు.

## 20న విద్యా భారతి ప్రాథమిక పాఠశాల భవనం మరియు బుద్ధ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం

**డాక్టర్ కాశీనాథ్ చెల్వా**

**బీదర్ జిల్లా (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :**



గౌతమ బుద్ధ విద్యా సంస్థ బాలూర్ పరిధిలోని విద్యా భారతి ఉన్నత ప్రాథమిక పాఠశాల బాలూర్‌లో కొత్తగా నిర్మించిన భవనం ప్రారంభోత్సవం మరియు పాఠశాల వార్షికోత్సవం మరియు గౌతమ బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం 20-12-2025న ఉదయం 11 గంటలకు భాల్కి తాలూకాలోని బాలూర్‌లో జరుగుతాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు గౌతమ బుద్ధుని విగ్రహంతో కూడిన గొప్ప ఊరేగింపు జరుగుతుంది. ఈ వేడుకకు భంటే వరజ్యోతి మరియు పూజ్య గురుబసవ పట్టదేవరు భాల్కి హాజరవుతారు. ఈశ్వర్ బి. ఖండ్రే ప్రారంభోత్సవం నిర్వహిస్తారు. గౌరవనీయ అటవీ పర్యావరణ జీవశాస్త్రం మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షత వహిస్తారు. గౌతమ్ బుద్ధ విద్యా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కాశీనాథ్ చెల్వా అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులు ఎంపీ ఖండ్రే, కర్ణాటక మత్స్య అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు మాల.బి. నారాయణరావు, కర్ణాటక సరిహద్దు అభివృద్ధి అథారిటీ అధ్యక్షుడు పురుషోత్తం బిలిమలే కార్యదర్శి ప్రకాష్ మట్టిహళ్లి, కన్నడ మరియు సంస్కృతి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిద్రాం షిండే, అతిథులుగా కాంగ్రెస్ నాయకులు దశరథ్ దొడ్డి, బసవరాజ్ బుల్లా బక్కప్ప కోటే, శివరాజ్ హస్సనకర్, న్యాయవాది బాపురా దేశ్‌ముఖ్, గ్రామ పంచాయతీ అధ్యక్షుడు లక్ష్మీబాయి చెల్వా, మాజీ గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడు సిద్రాం దేశ్‌ముఖ్, ఎల్.జి. గుప్తా, తిప్పన్న శివపురే,దశరథ్ గురు, బాబు టైగర్ మారుతీ బౌధే, అనిల్‌కుమార్ బెల్దార, రమేష్ డాకులగి, బాబూరావు పాశ్వాన్, రాజప్ప గున్నల్లికర్, మహేశ్ గోర్నాల్కర్‌తోపాటు పలువురు ప్రముఖులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొంటారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సన్మాన సభ నిర్వహించనున్నట్లు బాలూరులోని గౌతమ బుద్ధ విద్యాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ కాశీనాథ్ చెల్వ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## తుది విడత పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్






**వరంగల్, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ సందర్భంగా, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జనగామ జిల్లాలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నులపై పోలీస్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియతో పాటు ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ తనిఖీల్లో కమిషనర్ వెంట వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీ రవి, ఏసీపీ నర్సయ్య, అలాగే స్థానిక ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## కేయూ ఫార్మసీ విభాగంలో ప్రొఫెసర్ వి. మల్లారెడ్డి గౌరవార్థం ఎండోమెంట్ లెక్చర్ స్థాపన

**హన్మకొండ, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ వి. మల్లారెడ్డి గౌరవార్థంగా, ఆయన పరిశోధక విద్యార్థుల ఆధ్వర్యంలో ఫార్మసీ విభాగం గోల్డెన్ జూబిలీ సందర్భంగా "గోల్డెన్ జూబిలీ సెలెబ్రేషన్స్ అఫ్ యూసీపిఎస్ అండ్ ఎండోమెంట్ లెక్చరర్ ఇన్ హానర్ అఫ్ ప్రొ. వి. మల్ల రెడ్డి ఇన్ ఫార్మసిటికల్/మెడిసినల్ కెమిస్ట్రీ " అనే ఎండోమెంట్ లెక్చర్‌ను స్థాపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ పేరపై రూ. 3.00 లక్షల నగదును ఎండోమెంట్ నిధిగా జమ చేసినట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన వినతిపత్రాన్ని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సమక్షంలో సమర్పించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 9వ తేదీ, ప్రొఫెసర్ వి. మల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఎండోమెంట్ ఉపన్యాసాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రొఫెసర్ వి. మల్లారెడ్డి పరిశోధక విద్యార్థుల తరపున విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జి. అచ్చయ్య, ప్రొఫెసర్ ఎం. సారంగపాణి, ప్రొఫెసర్ విజయకుమార్ వెల్లడించారు.

# కేయూ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్ మీట్ 2025-26 ఈనెల 19, 20 తేదీల్లో

**హన్మకొండ, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ యెట్ అథ్లెటిక్ మీట్ 2025%-%26 ఫర్ మెన్ అండ్ ఉమెన్ ఈనెల 19, 20 తేదీలలో కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. కుమార్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అథ్లెటిక్ పోటీలను ఈనెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. మనోహర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ పోటీల్లో ఖమ్మం, అదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని కాకతీయ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న అన్ని డిగ్రీ, పీజీ కళాశాలల నుండి సుమారు 300 మంది పురుషులు, మహిళా క్రీడాకారులు వివిధ అథ్లెటిక్ విభాగాల్లో పాల్గొంటారని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ తెలిపారు. ఈ పోటీల్లో రన్నింగ్ ఈవెంట్స్ 100 మీ., 200 మీ., 400 మీ., 800 మీ., 1500 మీ., 5000 మీ., 10వేల మీ., 15000 మీ., రిలే రేసులు - 4ఐ100 మీ., 4ఐ400 మీ., జంప్స్ విభాగం - లాంగ్ జంప్, త్రిబుల్ జంప్, హై జంప్ త్రోస్ విభాగం - షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, హామర్ త్రో పురుషులు, మహిళలకు విడిగా నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. కుమార్ స్వామి తెలిపారు. ఈనెల 20వ తేదీన జరిగే క్రీడల ముగింపు కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. మనోహర్ పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

# అంచనాలకు మించి అద్భుత విజయం

**ఊహించని విజయం.... ఊహించిన వరం**
**అతివిశ్వాసంతో దూసుకుపోయినోళ్లకు ఎదురుదెబ్బ తగిలింది**
**రఘువంశీపై అత్యంత విశ్వాసం కనబరిచిన ఐనవోలు సామాన్య ప్రజలు**
**కుట్రలు ఎన్నిపన్నిన రఘువంశీ విజయాన్ని అడ్డుకోలేక పోయారు**
**ప్రజా విశ్వాసం ముందు ప్రలోభాలకు పెద్దపీట వేసిన ప్రజల ఓట్లను మళ్లించుకోలేకపోయారు**
**ఐనవోలు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానంటూ ఐనవోలు సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మండలంలోని ఐనవోలు గ్రామంలో ఊహించని విజయం చోటు చేసుకుంది. అంచనాలు మించి గడ్డం రఘువంశీ గౌడ్ గ్రామ సర్పంచ్ గా విజయకేతనం ఎగురవేశారు.ముందుగా ఊహించిన విధంగానే రఘువంశీ గెలుపులో ఐనవోలు గ్రామ ప్రజలు కీలకపాత్ర పోషించారు. ఐనవోలు గ్రామ ప్రజల విశ్వాసం రఘువంశీ వైపు వెళ్లడానికి తన వ్యక్తిగత స్వభామే కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సామాన్య పౌరునిగా ప్రజాసేవలో శక్తివంచనలేని సేవ కొనసాగించినందునే రాజకీయ రంగ ప్రవేశంలో ప్రారంభంలోనే విజయ కేతనం ఎగురవేశారు. బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా రఘువంశీ తన ప్రచారంలో ఐనవోలు ప్రజలకు స్పష్టమైన హామీలను ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు అమలు చేయక పోవడంలో అవగాహన కల్పించే విషయంలో నిరంతరంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం మూలంగానే ప్రజలు తనను బలపరిచి గెలిపించారనేది స్పష్టంగా తెలుస్తుంది.రఘువంశీ గెలుపులో ఐనవోలు ప్రజలు కష్టాలు తీరే ఆస్కారం ఉందని బలమైన విశ్వాసం కనబడుతుంది.నూతనంగా గెలుపొందిన ఐనవోలు గ్రామ సర్పంచ్ రఘువంశీ ముందు పెనుసవాళ్లు కూడా లేకపోలేదు.గర్వం అనే పదానికి ఎక్కడ అవకాశం కల్పించకుండా గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు మీరు సూచించిన అభిప్రాయాల మేరకు సహకరిస్తూ పనిచేయుటకు సర్వదా శిరస్సు వంచి కొనసాగుతానని నిండు మనసు మీద ప్రమాణం చేసి తెలుపుతున్నాను. ఎన్నో సమస్యల మీద పోరాటం చేసిన అనుభవం కలిగి ఉన్నప్పటికిని సేవలో మాత్రం ఎంతో సున్నితమైన మనస్తత్వాన్ని కలిగి గ్రామ అభివృద్ధి కోసం ప్రజాసేవకు నిష్ఠాతునై కట్టుబడి పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నాను. ప్రజలుగా మీ మాటే నా మాట మీ అభివృద్ధి అనుకుంటూ ప్రజల ఆశయాల మేరకు ఆలోచనల మేరకు అభివృద్ధి మేరకు నా ఊరు అభివృద్ధి నా జీవిత పయనంలా కొనసాగిస్తానని నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి శీరస్సు వంచి ధన్యవాదలు తెలిపారు..



పేనుసవాళ్లను అధిగమించే
ఆదర్శ ప్రాయుడు.. అతి త్వరలో..

# సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




**ములుగు జిల్లా, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఫ్రాడ్‌కు ఫుల్ స్టాప్" 6 వారాల సైబర్ అవగాహన కాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా, బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్‌లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓటీపీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అనుమానాస్పద అటాచ్‌మెంట్‌లను తెరవకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డిజిటల్ అరెస్ట్‌లు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసిన కలెక్టర్, డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఫోన్ కాల్స్, సందేశాలను నమ్మవద్దని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్, www.cyber-crime.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జీ, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వర రావు, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు బాంబు బెదరింపులు

గాంధీనగర్ : గుజరాత్‌లో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అహ్మదాబాద్ లోని పలు పాఠశాలలకు బుధవారం ఉదయం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. నగరంలోని మహారాజా అగ్రసేన్ స్కూల్, వేజల్పూర్ జైడస్ స్కూల్, నిర్మాణ్ స్కూల్, డివైన్ స్కూల్, ఆవిష్కర్ స్కూల్, కలోల్ దేవ్ ఇంటర్నేషనల్ సహా ప్రముఖ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలు ఉంచినట్లు బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాఠశాలల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు.

# హనుమకొండ జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

**నాలుగు మండలాల్లో 86.45 శాతం పోలింగ్ నమోదు**



**హన్మకొండ, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించగా, ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 86.45 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ కేంద్రాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలైన ఓట్ల లెక్కింపు అభ్యర్థుల సమక్షంలో ప్రారంభమైంది. ఎన్నికల అధికారులు పారదర్శకంగా ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించారు. మండలాల వారీగా పోలింగ్ వివరాలను పరిశీలిస్తే, ఆత్మకూర్ మండలంలో 24,844 ఓట్లు పోలవగా 87.43 శాతం పోలింగ్ నమోదైంది. దామెర మండలంలో 19,602 ఓట్లు పోలవగా 89.58 శాతం, నడికూడ మండలంలో 23,362 ఓట్లు పోలవగా 85 శాతం, శాయంపేట మండలంలో 28,436 ఓట్లు పోలవగా 84.74 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 96,244 ఓట్లు పోలయ్యాయి. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించగా, మూడు దశలూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని కలెక్టర్ తెలిపారు. తొలి విడతలో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో, రెండో విడతలో ధర్మసాగర్, హసన్‌పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, సమన్వయ చర్యల వల్ల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగిందని కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.

## కాకతీయ యువ క్రీడోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



**హన్మకొండ, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కాకతీయ యువ క్రీడోత్సవాల బ్రోచర్‌ను బుధవారం వీసీ చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేయూ వైస్ ఛాన్సలర్ ప్రో. కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రో. వి. రామచంద్రం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రో. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, నాయకత్వ లక్షణాల పెంపుకు దోహదపడతాయని, యువ క్రీడోత్సవం ద్వారా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, జట్టు భావన, ఆరోగ్యకరమైన పోటీ మనస్తత్వం పెరుగుతాయని తెలిపారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి మాట్లాడుతూ, ఈ యువ క్రీడోత్సవాలను వ్యాయామ కళాశాల, స్పోర్ట్స్ బోర్డ్ సహకారంతో విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని అనుబంధ కళాశాలల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ క్రీడోత్సవాల్లో క్రికెట్ (పురుషులు), వాలీబాల్ (పురుషులు, మహిళలు), 400 మీటర్ల పరుగు (మహిళలు), 800 మీటర్ల పరుగు (పురుషులు), ఖో-ఖో (మహిళలు) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలు జనవరి 12 నుంచి 23 వరకు జరుగుతాయని, జట్ల పేర్లను జనవరి 5లోపు డీన్, స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

# విశ్వవిద్యాలయ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల సేవలు మరువలేనివి

**కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**






**హన్మకొండ, డిసెంబర్ 17 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో విశ్రాంత బోధనా, బోధనేతర ఉద్యోగుల సేవలు ఎనలేనివని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. "పెన్షనర్స్ డే" సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలోని సెనెట్ హాల్‌తో పాటు కామర్స్ కళాశాలలో నిర్వహించిన విశ్వవిద్యాలయ విశ్రాంత ఉద్యోగుల సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని బకాయిలను పూర్తిగా క్లియర్ చేసినట్లు, ఇకపై డి.ఏ (డియర్నెస్ అలవెన్స్)ను ప్రతి నెల క్రమం తప్పకుండా చెల్లించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గోల్డెన్ జూబిలీ సంవత్సరంలోకి అడుగుపెట్టిన కాకతీయ విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలను మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం ఒక దేవాలయంలాంటిదని, దాని అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అదే దిశగా విశ్వవిద్యాలయ అభివృద్ధి కూడా సాగాలని సూచించారు. ఇందుకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను సమర్పించాలని అధికారులను కోరారు. బోధనా ఉద్యోగుల సమావేశంలో ఆచార్య ఎ. సదానందం, ఆచార్య రవీందర్, ఆచార్య వీరన్న, ఆచార్య ఎర్రగట్టు స్వామి, ఆచార్య కే. వెంకటనారాయణ, ఆచార్య రామిరెడ్డి, ఆచార్య సుధాకర్, ఆచార్య సమ్మయ్య పాల్గొన్నారు. అలాగే మాజీ ఉపకులపతులు ఆచార్య వి. గోపాల్ రెడ్డి, ఆచార్య ఇక్బాల్ అలీ, ఆచార్య సీతారామారావు తదితరులు హాజరయ్యారు. బోధనేతర ఉద్యోగుల సమావేశంలో డాక్టర్ సంజీవరావు, డాక్టర్ నాగేశ్వర్ రావు, నరసింహ మూర్తి, ఎన్.ఎస్.ఆర్. మూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత సామాన్ల డింపింగ్ అగ్నికి ఆహుతి

**సిద్దిపేట,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఓ పాత ఇనుప సామాన్ల డంపింగ్ యార్డులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డంపింగ్ యార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. రూ.లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకొని క్షణాల్లో ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ÷ర్‌ఇరజిన్లతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem

# హనుమకొండలో జాబ్ మేళా

**డిసెంబర్ 20న ఎంసీసీ వరంగల్‌లో నిర్వహణ**
**70 ఉద్యోగ ఖాళీలకు అవకాశం**




**వరంగల్, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 20, 2025 న ఎంసీసీ వరంగల్ (ఎంసీసీ వరంగల్)లో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి జాబ్ మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ మేళాలో వివిధ ప్రైవేట్ సంస్థలు పాల్గొని మొత్తం 70 ఉద్యోగ ఖాళీలకు ఎంపికలు చేపడతాయని వెల్లడించారు. ఈ జాబ్ మేళాలో టెలికాలర్స్, రిటైల్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, హెల్పర్, ప్రొడక్షన్, మార్కెటింగ్ వంటి విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కాజీపేట, వరంగల్, హైదరాబాద్ ప్రాంతాలకు సంబంధించిన ఉద్యోగాలు ఈ మేళాలో ఉన్నాయని చెప్పారు. ఈ ఉద్యోగాలకు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. విద్యార్హతగా ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఐటీఐ (ఫిట్టర్, ఎలక్ట్రిషియన్), బి.ఎస్సీ, ఎం.ఎస్సీ (కెమిస్ట్రీ) అర్హతలు కలిగిన వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఉద్యోగాలకు అనుగుణంగా రూ.10,000 నుంచి రూ.25,000 వరకు నెల జీతం ఉంటుందని వివరించారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, బయోడేటాతో జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 78933 94393 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయ అధికారులు తెలిపారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్**



**హన్మకొండ, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

వికసిత్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనను ఈ నెల 18 నుంచి 20 డిసెంబర్ వరకు హన్మకొండ విద్యానగర్‌లోని సెయింట్ పీటర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యల్.వి. గిరిరాజ్ గౌడ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాస్త్రం, సాంకేతికత, గణితం, ఇంజినీరింగ్ (ఎస్.టి.ఈ.ఎం) అంశాలను ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని ఈ బాలల వైజ్ఞానిక ప్రదర్శనను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు, గ్రీన్ ఎనర్జీ, ఉద్భవిస్తున్న సాంకేతికత, గణిత నమూనాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, నీటి సంరక్షణ, నిర్వహణ వంటి ఉప ఇతివృత్తాలపై విద్యార్థులు తమ ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రదర్శించనున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ద్వారా ఎంపికై రూ.10 వేల అవార్డు పొందిన ఇన్స్పైర్ పథకానికి చెందిన 93 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు 18 డిసెంబర్ సాయంత్రం లోపు సెయింట్ పీటర్ ఉన్నత పాఠశాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ బాలల వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించాలని ఆయన కోరారు. సందర్శన షెడ్యూల్ ప్రకారం 19 డిసెంబర్ ఉదయం హన్మకొండ, ఆత్మకూరు, హాసన్‌పర్తి మండలాల విద్యార్థులు, మధ్యాహ్నం పరకాల, శాయంపేట, వేలేరు, భీమదేవరపల్లి మండలాల విద్యార్థులు సందర్శించనున్నారు. 20 డిసెంబర్ ఉదయం కమలాపూర్, నడికుడ, ఎల్కతుర్తి మండలాల విద్యార్థులు, మధ్యాహ్నం దామెర, ధర్మసాగర్, ఖాజిపేట, అయినవోలు మండలాల విద్యార్థులు సందర్శించనున్నట్లు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసేందుకు మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో కూడిన 15 కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అలాగే 19 డిసెంబర్ మధ్యాహ్నం ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు "కాలుష్య నియంత్రణ" అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ స్వామి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, బండారు మన్మోహన్, బోయినపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పదవీ బాధ్యతల తేదీ మార్పు

**హైద్రాబాద్, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్):**




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఈ నెల 20వ తేదీన పదవి బాధ్యతలు స్వీకరించాల్సి ఉండగా, ఆ తేదీని రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో సర్పంచుల అపాయింట్ డేను డిసెంబర్ 22కు మార్చినట్లు పంచాయతీరాజ్ శాఖ ప్రకటించింది. డిసెంబర్ 20న నిర్ణయించిన ముహూర్తం సరైనది కాదని పలువురు ప్రజా ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేయడంతో పాటు, అపాయింట్ డే వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ స్పందించి అధికారికంగా తేదీని మార్చినట్లు సమాచారం. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు డిసెంబర్ 22న అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నిర్ణయంతో సర్పంచులు, గ్రామస్థాయి నాయకుల్లో స్పష్టత ఏర్పడిందని అధికారులు తెలిపారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం - కొండా మురళీధర్ రావు






**వరంగల్ ఓ సిటీలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ**

**వరంగల్, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు, విజ్ఞప్తులను ఆయన స్వీకరించారు. పెద్ద సంఖ్యలో క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. వారి సాధకబాధకాలను శ్రద్ధగా విన్న కొండా మురళీధర్ రావు సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఏ సమస్య ఉన్నా మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా క్యాంపు కార్యాలయానికి వచ్చి నిర్భయంగా తనను సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వాలు మారినా, ఎన్నో కష్టనష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అహర్నిశలు పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు వచ్చేలా అవసరమైన పదవులు కల్పించేందుకు తాను కృషి చేస్తానని కొండా మురళీధర్ రావు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యమత్యంతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ పరంగా కార్యకర్తలకు, నాయకులకు గౌరవం, మర్యాదలు దక్కేలా నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. కొండా దంపతులు వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటారని, ఎలాంటి ఆపద సమయంలోనైనా తమ ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.


# అధికారుల 'బలుబులు'లకు హద్దులు లేవు!









**అవినీతి బయటపడుతుందనే భయంతో ఆర్టీఐ బోర్డు తొలగింపు?**
**చట్ట నిబంధనలకు విరుద్ధంగా సివిల్ సప్లై శాఖ అధికారుల వైఖరి**
**'వార్తలు వేస్తే మాకేంటి' అంటూ బాధ్యతారాహిత్యం**
**ఆర్టీఐ కమిషనర్ తక్షణ జోక్యం కోరుతున్న ప్రజా సంఘాలు**

**వరంగల్, డిసెంబర్ 17, 2025 (జై భీమ్ న్యూస్)**

సివిల్ సప్లై శాఖలో అధికారుల అవినీతి, అక్రమాలు బయటపడతాయనే భయంతోనే సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ యాక్ట్%-%2005)కు సంబంధించిన బోర్డుల నిర్వహణను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. ప్రజల నుంచి వస్తున్న ఆర్టీఐ దరఖాస్తులను తట్టుకోలేక ఏకంగా ఆర్టీఐ బోర్డులనే తొలగించే స్థాయికి అధికారులు దిగజారుతున్నారని ప్రజా సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి.

"ఆర్టీఐ బోర్డు లోపలే ఉందా?

బొంత సంచిలో పెట్టి బయట పడేయండి!

మా అవినీతిని బయటపెట్టే ఏకైక బోర్డు అదే"

అన్న వ్యంగ్య వ్యాఖ్యలతో ప్రజా సంఘాలు అధికారుల తీరును ఎండగట్టాయి.

వివరాల్లోకి వెళితే, సివిల్ సప్లై శాఖ కార్యాలయాల్లో చట్టప్రకారం తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన ఆర్టీఐ బోర్డులు చాలా చోట్ల కనబడకపోవడం, లేదా ఉన్న చోట్ల పూర్తి సమాచారం లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఆర్టీఐ చట్టం ప్రకారం ప్రజలకు సమాచారం సులభంగా అందుబాటులో ఉండేందుకు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పిఐఓ), అసిస్టెంట్ పీఐఓ, ఫస్ట్ అప్పీల్ అథారిటీ, దరఖాస్తు విధానం, ఫీజు వివరాలు బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాల్సి ఉంది. కానీ ఈ నిబంధనలను సివిల్ సప్లై శాఖ అధికారులు పూర్తిగా విస్మరించినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారు "వార్తలు వేస్తే మాకేం కాదు" అన్న ధోరణితో స్పందిస్తున్నారని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇది ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదకర వైఖరని వారు వ్యాఖ్యానించారు. రేషన్ కార్డులు, నిత్యావసర సరుకుల పంపిణీ, ప్రభుత్వ సబ్సిడీలు వంటి కీలక అంశాలు సివిల్ సప్లై శాఖ పరిధిలో ఉండటంతో, ఈ శాఖలో సమాచార హక్కు అమలు మరింత కీలకమని ప్రజా సంఘాలు గుర్తు చేశాయి. అయితే ఆర్టీఐ బోర్డుల లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు తమ హక్కుల కోసం సమాచారం పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని సివిల్ సప్లై శాఖ అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అన్ని కార్యాలయాల్లో వెంటనే ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేసి, పూర్తి వివరాలు స్పష్టంగా ప్రదర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరాయి. లేదంటే ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టి, ప్రజల సమాచార హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు.

# కాళేశ్వరంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ఘన విజయం

**జయశంకర్ భూపాలపల్లి, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి వెయ్యికి పైగా ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి స్పష్టమైన ఆధిక్యత కనబరిచారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి పుష్కరాలు నిర్వహించినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కనీసం సగం ఓట్లు కూడా రాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం గ్రామ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్ పాలనపై విశ్వాసం ఉంచి మరోసారి తమ మద్దతు ప్రకటించినట్లు ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఈ ఘన విజయం సందర్భంగా గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ, వెన్నపురెడ్డి మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# ముగిసిన పంచాయితీ సమరం

**మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి**
**మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం**
**బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్**
**22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం**
**పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి**

**హైదరాబాద్,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

**పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ**

**హైదరాబాద్,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్‌స్టలెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్‌స్టలెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్‌స్టలెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎ÷-లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్‌స్టలెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

## గన్నవరంలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా..మార్పు కనిపించడం లేదు.. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న పోలీసుకలు మాఫియా సవాల్ విసురుతోంది. . పోలీసులు ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహించి గంజాయిని తరలించే ముఠాను అడ్డుకుని అరెస్టులు చేస్తున్నారు. తాజాగా గన్నవరంలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకుని భారీగా గంజాయిని సీజ్ చేశారు. కృష్ణా జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. గన్నవరంలోని బీబీ గూడెం అండర్ పాస్ వద్ద పోలీసులు బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి వెంటనే అడ్డుకున్నారు. దాదాపు 112 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న మహారాష్ట్ర పూణెళికు చెందిన దీపక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ÷ుల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు పూర్వాపరాలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరించారు. సాధారణ వాహన తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నామని ఎస్పీ తెలిపారు. పెనమలూరులో కూడా గంజాయి ప్యాకెట్లు పార్శిల్ చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్ వెల్లడించారు.

## వరుసగా మూడోరోజూ నష్టాలు

**నష్టాలతో ముగిసిన సూచీలు**

**ముంబై,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

దేశీయ సూచీలు వరుసగా మూడోరోజు కూడా నష్టాలనే చవిచూశాయి. బుధవారం ఉదయం లాభాల్లోకి వచ్చిన సూచీలు చివరకు నష్టాలతోనే రోజును ముగించాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ పడిపోతుండడం, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లను వెనక్కి లాగాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (85, 679)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కిందకు దిగ జారింది. ఒక దశలో 84, 889 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే ఆ తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ కిందకు దిగివచ్చింది. చివరకు సెన్సెక్స్ 120 పాయింట్ల నష్టంతో 84, 559 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 41 పాయింట్ల నష్టంతో 25, 818 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఏపీఎల్ అపోలో, హిందుస్థాన్ జింక్, శ్రీరామ్స్ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. మ్యాక్స్ హెల్త్‌కేర్, పాలీక్యాబ్, కోల్గేట్, పీబీ ఫిన్‌టెక్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.38గా ఉంది.

## జిహెచ్ఎంసి వార్డుల డీలిమిటేషన్

**గడువును 19 వరనకు పొడిగించిన హైకోర్టు**
**జనాభా సంఖ్య, మ్యాపులను డొమైన్‌లో ఉంచాలని ఆదేశం**

**హైదరాబాద్,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ వార్డుల డీలిమిటేషన్ పక్రియపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 17తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో రెండు రోజులు అంటే డిసెంబర్ 19 వరకు పొడిగిస్తూ ఆదేశించింది. పిటిషనర్ల న్యాయవాదులు మూడు రోజులు పొడిగించాలని కోరగా, డెడ్‌లైన్ దగ్గరపడటంతో రెండు రోజులు సరిపోతాయని హైకోర్టు పేర్కొంది. అదనంగా, వార్డుల వారీగా జనాభా సంఖ్యతో పాటు మ్యాప్‌లను 24 గంటల్లోపు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని జీహెచ్ఎంసీకి ఆదేశించింది. ఇది ప్రజలు అభ్యంతరాలు సమర్పించడానికి సహాయపడుతుందని కోర్టు అభిప్రాయపడింది. సెన్సస్ కమిషనర్ ఇచ్చిన డిసెంబర్ 31 డెడ్‌లైన్ గురించి అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించి 150 నుంచి 300 వార్డులకు పెంచుతూ డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయింది. దీనిపై వెల్లువలా అభ్యంతరాలు వస్తున్న నేపథ్యంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. పక్రియలో పారదర్శకత లేకపోవడం, సరిహద్దులు అశాస్త్రీయంగా ఉండటం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆదేశాలతో డీలిమిటేషన్ పక్రియ మరింత పారదర్శకంగా సాగే అవకాశం ఉంది. ప్రజలు తమ అభ్యంతరాలు సమర్పించుకోవడానికి అదనపు సమయం లభించింది. ముఖ్యంగా అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ స్థానాలు, మున్సిపల్ వార్డులు వంటి ఎన్నికల యూనిట్ల సరిహద్దులను జనాభా మార్పుల ఆధారంగా సర్దుబాటు చేయడం చేస్తారు. జనాభా పెరిగితే లేదా తగ్గితే, ప్రతి ఎన్నికల ప్రాంతంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చూడటం,ఒక వార్డులో జనాభా చాలా పెరిగితే, దాన్ని రెండు వార్డులుగా విభజించి సరిహద్దులు మార్చడం చేస్తారు.

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

**పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల**

**అమరావతి,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్) :**

మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జీతో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ్ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్ధంగా జరగాల్సిన మెజిస్టీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

## దేశీయ క్యాబ్ భారత్ ట్యాక్సీ

**జనవరి 1నుంచి ఢిల్లీలో ప్రారంభం**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈ యాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా.. ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చని తెలిపింది.

## మక్కజొన్న పంటను ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**బాధిత రైతు కుటుంబం డిమాండ్**



**ఎల్కతుర్తి, 17 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్):**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన రైతు కొప్పెర శ్రీనివాస్‌కు సంబంధించిన వ్యవసాయ భూమిలో పండించిన మక్కజొన్న పంటను గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తో తొక్కించి ధ్వంసం చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధిత రైతు శ్రీనివాస్ కుమారుడు సాంబరాజు మీడియాతో మాట్లాడుతూ, సర్వే నెంబర్ 531లోని ఒక ఎకరం పది గుంటల భూమిని తమ కుటుంబం గత 50 ఏళ్లుగా వారసత్వంగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. చేతికి అందిన మక్కజొన్న పంటను హన్మకొండకు చెందిన కొందరు వ్యక్తులు, రాత్రి సుమారు 12 గంటల సమయంలో ట్రాక్టర్‌తో తొక్కించి పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో మక్కజొన్నతో పాటు పత్తి పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని, దాదాపు రూ. 1 లక్ష 50 వేల వరకు పెట్టుబడి నష్టం జరిగినట్లు బాధిత రైతు కుటుంబం వెల్లడించింది. ఈ అక్రమ చర్యల కారణంగా తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటను ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని, అలాగే తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని పేర్కొంటూ సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయం, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

## ప్రైవేట్ విద్యా వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలి

**కలకోటి మహేందర్, న్యాయవాది**
**అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు**



**హన్మకొండ, డిసెంబర్ 18, 2025 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని కలకోటి మహేందర్, న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి (ఎబిఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ నగరంలోని పబ్లిక్ గార్డెన్ వద్ద గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే తల్లిదండ్రులు అధిక ఫీజుల దోపిడీకి గురవుతున్నారని, అయినప్పటికీ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నాణ్యమైన విద్య అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని విమర్శించారు. పాఠశాల రకం, ఫీజుల స్థాయిని బట్టి విద్యా ప్రమాణాలు మారుతున్నాయని పేర్కొంటూ, సాధారణ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. దీంతో విద్యార్థులకు సమానమైన, నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని పేర్కొన్న ఆయన, అందరికీ సమాన విద్య అందాలంటే ప్రైవేట్ విద్యా వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాల్సిందే అని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, బడా పారిశ్రామికవేత్తల పిల్లల నుంచి సాధారణ కూలీ పని చేసే వ్యక్తుల పిల్లల వరకు ఒకే పాఠశాల %-% ఒకే విద్యా వ్యవస్థ అమలు చేస్తేనే ప్రభుత్వం, అధికారులు ప్రజలకు నాణ్యమైన విద్య అందించగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే తల్లిదండ్రులు కూడా ప్రజాప్రతినిధులను ప్రశ్నించి విద్యా వ్యవస్థలో మార్పు తీసుకురావాలని కలకోటి మహేందర్ పిలుపునిచ్చారు.

## 20,21 తేదీల్లో రెండ్రోజులు ఉపరాష్ట్రపతి పర్యటన

**ఏర్పాట్లను ఆరా తీసిన సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్,డిసెంబర్ 17(జై భీమ్ న్యూస్):**

భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకొని అక్కడ నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా




# ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.

# బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

### హైకోర్టును ఆశ్రయించిన నటి శిల్పాశెట్టి



బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు. తాము దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, దేశ న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని' శిల్పా శెట్టి పేర్కొన్నారు. బిజినెస్‌మెన్ రంజిత్ బింద్రా స్థాపించిన 'బాస్టియన్ హాస్పిటాలిటీ'లో 2019లో పెట్టుబడి పెట్టిన శిల్పా శెట్టికి ఇందులో 50 శాతం భాగస్వామ్యం ఉంది. బెంగళూరులో అత్యంత ఖరీదైన పబ్‌లలో ఒకటిగా పేరొందిన బాస్టియన్, ఇప్పుడు వరుస వివాదాలతో వార్తల్లో నిలిచింది.

# యువదర్శకుడు కెకె కన్నుమూత




టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. నాగార్జున లాంటి పెద్ద హీరో తనకు అవకాశం ఇవ్వడం వల్లే తాను దర్శకుడిగా ఎదగగలిగానని కిరణ్ కుమార్ ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండేవారు. ఇండస్ట్రీలో ఆయనను అందరూ 'కేకే' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. కాగా.. కిరణ్ కుమార్ మృతి పట్ల టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, దర్శకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడైన దర్శకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.



# మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM